


ప్రధాని నరేంద్రమోదీ హయాంలోనే దేశాభివృద్ధి
● విచ్ఛిన్నం, విధ్వంసాలతో దేశాల అభివృద్ధి అసాధ్యం
● మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ 7

మేదపల్లిలో డెంగ్యూ కేసు నమోదు

ఝరాసంగం, ఆగస్టు 14 : సంగారెడ్డి జిల్లాలో మరో డెంగ్యూ కేసు నమోదైంది. ఝరాసంగం మండలంలోని మేదపల్లి గ్రామంలో ఓ యువకుడికి డెంగ్యూ ఫీవర్ నిర్ధారణ అయినట్లు వైద్యాధికారులు బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన ఈశ్వరయ్య(29) నాలుగైదు రోజుల క్రితం జ్వరం రావడంతో ఝరాసంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించాడు. దీంతో జ్వరానికి సంబంధించిన మందులను అందజేశారు. మందులు వాడినా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు రక్త పరీక్షలు చేయగా డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎంపీడీవో సుధాకర్, వైద్యాధికారిని రమ్య బృందం బుధవారం గ్రామాన్ని సందర్శించారు. పల్లెలోని పరిసరాలను శుభ్రం చేయించారు. అవసరమైతే గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామస్థులకు తెలియజేశారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



మేదపల్లి గ్రామంలో పర్యటిస్తున్న అధికారులు

మా విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, మా ఉపాధ్యాయ బృందానికి, సమస్త ప్రజలకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
Degree College Admissions in Progress
B.Sc MPCs | B.Sc BZC | B.Com Computer Application | B.B.A
ఫోన్స్: 9912055411, 9989289036, 9908530201

ఈదర సల్మోన్ రెడ్డి
డైరెక్టర్
సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్
సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల
సెయింట్ ఆంథోనీస్ డిగ్రీ కళాశాల
Regd.No. 3092/99
(బాలికలకు మాత్రమే)
శాంతినగర్, సంగారెడ్డి
హైస్కూల్, జూనియర్ & డిగ్రీ కళాశాల బాలికలకు హాస్టల్ వసతి కలదు



విద్యుత్ కాంతుల్లో మెదక్ కలెక్టరేట్

పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబు

- పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- మెదక్‌లో ప్రభుత్వ సలహాదారు కేశవరావు, సంగారెడ్డిలో మంత్రి దామోదర్‌తో జెండా ఆవిష్కరణ

మెదక్ అర్బన్/సంగారెడ్డి క్రైం/తూప్రాన్, ఆగస్టు 14 : పంద్రాగస్టు వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసింది. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు విద్యుత్‌కాంతులీనుతున్నాయి. మెదక్, సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు సాయుధ బలగాల విన్యాసాలు, విద్యార్థుల దేశభక్తి, గీతాలాపాన, నృత్యాల రిహార్సల్స్‌ను నిర్వహించారు. మెదక్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సంగారెడ్డిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి హైదరాబాద్‌లో కేశవరావును ఆయన స్వగృహంలో కలిసి పూల బొకేను అందజేసి, మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం తరఫున ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానించారు. మెదక్ పోలీస్ పరేడ్ మైదానాన్ని బుధవారం కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వేదిక, కార్యక్రమానికి హాజరయ్యే వారు కూర్చుకోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.



సంగారెడ్డి పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య వేడుకల కోసం చేసిన ఏర్పాట్లు

చిట్టి చేతులతో మువ్వెన్నెల తోరణాలు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 14 : రేపటి భారతం.. పంద్రాగస్టు సంబరాలకు సిద్ధమవుతున్నది. సంగారెడ్డిలోని ప్రభుత్వ పాఠశాలల్లో సైతం పంద్రాగస్టు ఉత్సవాలకు పాఠశాలలను ముస్తాబు చేస్తున్నారు. చిట్టి చేతులతో మువ్వన్నెల జెండాలను తోరణాలుగా చేసి అలంకరణ ప్రక్రియలో పాలుపంచుకోవడం స్థానిక అంబేద్కర్ స్టేడియం సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో(జీజీపీఎస్) 'ఆంధ్రజ్యోతి'కి కనిపించింది. ఈ సందర్భంగా విద్యార్థులను పలకరిస్తే రేపు పంద్రాగస్టు కదా సార్ అందుకే స్కూల్‌ని డెకరేట్ చేస్తున్నామని ఉత్సాహంగా సమాధానం ఇచ్చారు.



జెండా తోరణాలు సిద్ధం చేస్తున్న విద్యార్థులు



రుణమాఫీకి సంబంధించిన కీలక ఘట్టానికి మరికొద్ది సమయమే మిగిలి ఉంది. ఈరోజు మధ్యాహ్నం 12 గంటల తర్వాత లక్షన్నర నుంచి 2లక్షల వరకు రుణమాఫీ జరుగనున్నది. రైతుల ఖాతాల్లో నగదును జమ చేయనున్నారు. గత రెండు దఫాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 2.29 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగింది. దాదాపు రూ.1659 కోట్ల వరకు మాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ప్రస్తుత జాబితాలోనూ మరో లక్ష మంది వరకు ఉంటారని అంచనా.



పేరుందా..లేదా..!

'రుణమాఫీ'పై ఉత్కంఠ

- నేడు రూ.2 లక్షల్లోపు మాఫీ
- ఇప్పటికే రెండు విడతలు పూర్తి
- ఉమ్మడి జిల్లాలో దాదాపు లక్ష మందికి చేకూరనున్న ప్రయోజనం
- రూ.2లక్షలు పైబడిన వారిలో అయోమయం
- తుది జాబితాను బయటపెట్టని అధికారులు
- ఆశావహుల్లో తర్జనభర్జన

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, ఆగస్టు 14 : ఆఖరి విడతగా రూ.2 లక్షలలోపు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది. ఇప్పటికే తొలి, రెండో విడతల్లో లక్ష, లక్షన్నర రుణాలు పొందినవారికి మాఫీ జరిగింది. ప్రస్తుతం 2 లక్షల వరకు రుణం తీసుకున్నవారికి ప్రయోజనం చేకూరనున్నది. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇదే తుది విడత కావడంతో రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రెండు విడతల లబ్ధిదారుల జాబితాను ఒకరోజు ముందుగానే ప్రకటించారు. కానీ ఆఖరి విడతకు సంబంధించిన జాబితాపై తాత్సారం చేశారు. దాదాపు లక్ష మందికి ప్రయోజనం చేకూరనుంది.

తుది జాబితాపై ఆచితూచి..

జూలై 18వ తేదీన తొలి విడతగా రైతులకు రుణమాఫీ చేశారు. లక్ష వరకు రుణం పొందినవారందరికీ ప్రయోజనం కలిగింది. కాగా రెండ్రోజుల ముందుగానే లబ్ధిదారుల జాబితాను బయటపెట్టారు. ఎవరెవరికి మాఫీ జరుగుతోందననే విషయం తేటతెల్లమైంది. జూలై 30వ తేదీన రెండో విడతగా రూ.లక్షన్నర వరకు మాఫీ చేశారు. దీనికి సంబంధించిన జాబితా కూడా ఒక రోజు ముందుగానే బయటపడింది. కానీ ఆగస్టు 15కు సంబంధించిన ఆఖరి జాబితాపై అటు ప్రభుత్వం, ఇటు అధికారులు ఆచితూచి వ్యవహరించినట్లుగా కనిపిస్తోంది. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు సంబంధించి లబ్ధిదారుల సంఖ్యపై వ్యవసాయాధికారులు, లీడ్ బ్యాంక్ అధికారులు దాటవేసే ప్రయత్నం చేశారు. తమకు సమాచారం రాలేదని అన్నారు. రాత్రి 7 గంటల వరకు కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది.

విడతల వారీగా లబ్ధిపొందిన రైతులు, ఎన్ని కోట్లంటే..

జిల్లా	మొదటి విడత రైతులు	మాఫీ(కోట్లల్లో)	రెండో విడత	మాఫీ
సంగారెడ్డి	51,167	279.62	27,249	286.79
మెదక్	47,968	238.81	21,517	202.98
సిద్దిపేట	53,129	291.21	27,955	279.33
మొత్తం	1,52,264	889.83	76,721	769.10

రూ.2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్న ఆనందం కంటే జాబితాలో తమ పేరుందో.. లేదోననే ఉత్కంఠే రైతులను ఊపిరి బిగపట్టేలా చేసింది. లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల సంఖ్య కంటే రూ.2 లక్షలపైన రుణం పొందినవారి సంఖ్యనే మూడింతలు ఉన్నట్లుగా తెలుస్తోంది.

అయోమయంలో రైతులు

అయితే రూ.2 లక్షల పైబడిన రుణం, వడ్డీని ముందుగా చెల్లిస్తేనే తుదిజాబితాలో పేరుంటుందని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో కొంత మంది రూ.2 లక్షలపైనున్న రుణాన్ని చెల్లించారు. ఇంకొందరేమో ప్రభుత్వమే రూ.2 లక్షలు చెల్లిస్తే మిగతా మొత్తాన్ని తర్వాత చెల్లిస్తామనే ధీమాతో ఉన్నారు. అదే విధంగా రూ.3 లక్షల పైచిలుకు రుణాన్ని పొందినవారూ లేకపోలేదు. ఇలాంటి రైతులు కూడా తమ రుణమాఫీపై అయోమయంతోనే కనిపిస్తున్నారు. 3 లక్షలకు పైగా రుణం ఉంటే ఇప్పటికిప్పుడు మిగతా లక్ష రూపాయలు ఎక్కడి నుంచి తెచ్చి కట్టాలనే పలువురు ప్రశ్నిస్తున్నారు. ముందుగా రూ.2 లక్షలు మాఫీ చేయాలని పట్టుబడుతున్నారు.



పెద్దచెరువు పరిశీలన

పెద్దచెరువు తూము వివరాలు తెలుసుకుంటున్న హైడ్రా కమిషనర్

పటాన్‌చెరు, ఆగస్టు 14 : అమీన్‌పూర్ జీవవైవిధ్య పెద్దచెరువును బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. గతంలో పెద్దచెరువు తూములను మూసివేయడానికి దారి తీసిన పరిస్థితిలపై ఆరా తీశారు. తూముల నుంచి ప్రవహించే గొలుసుకట్టు కాల్వలు ఎక్కడెక్కడ కబ్జాలకు గురయ్యాయో తెలుసుకున్నారు. తూములు మూసివేయడంతో నీటిమట్టం పెరిగి ఇళ్ల స్థలాలు నీట మునుగుతున్నాయని బాధితులు కమిషనర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద చెరువు దిగువన ఉన్న బంధం కొమ్ము చెరువును పరిశీలించారు. రోడ్డు నుంచి దిగువకు ప్రవహించే వరద కాలువను పరీక్షించారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణాలను తక్షణమే ఆపాలని అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. గుర్తించిన ఆక్రమణలను త్వరలోనే తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు.



'మంజీర' పర్యటన

కల్పగూర్‌లోని మంజీరా అభయారణ్యంలో పర్యటించిన ఐఏఎస్ అధికారుల బృందం

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 14 : సంగారెడ్డి మండలం కల్పగూర్‌లోని మంజీరా అభయారణ్యంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి ఐఏఎస్ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఈఎఫ్ఎస్అండ్‌టీఅండ్ స్టేట్ వెట్లాండ్ అథారిటీ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి మాట్లాడుతూ మంజీరా అభయారణ్యానికి రామ్‌సర్ గుర్తింపునకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రెండురోజుల పాటు నిర్వహించిన సౌభాగ్యత మిషన్ వర్క్‌షాప్‌లో భాగంగా మంజీరా బ్యారేజ్, మంజీరా అభయారణ్యాన్ని సందర్శించామన్నారు. తొమ్మిది దీవులతో 550 ఎకరాల్లో విస్తరించి ఉన్న మంజీర ప్రాంతం 300 రకాల పక్షులు, 160 రకాల వివిధ జీవులకు స్థావరంగా ఉన్నదని గుర్తించామని ఆమె వెల్లడించారు. రామ్‌సర్ గుర్తింపుతో మంజీరా అభయారణ్యానికి ప్రపంచస్థాయి గుర్తింపు వస్తుందన్నారు.



వృద్ధురాలితో సేవలపై ఆరా తీస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

ఆస్పత్రి సందర్శన

మెదక్ కల్చరల్, ఆగస్టు 14 : మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని బుధవారం కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రతీ రోగి వద్దకు వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. ఏదైనా సమస్యగా ఉందా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. గడువు తీరిన మందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల నుంచి వచ్చిన రోగులకు త్వరగా పరీక్షలు చేసి, ఫలితాలను అందించాలని, వ్యాధులు ప్రబలకుండా చూడాలని సూచించారు. డీఎంహెచ్‌వో శ్రీరామ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శివదయాళ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికోల భారీ ర్యాలీ

● జూ.డాక్టర్‌పై హత్యాచారాన్ని నిరసిస్తూ ప్రదర్శన

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 14 : పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆర్‌జీ కార్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుంచి కలెక్టరేట్ వరకు ఫ్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. రక్షించే ప్రాణాలకే రక్షణ లేకపోతే ఎలా అని, జూనియర్ డాక్టర్‌పై హత్యాచారానికి పాల్పడిన నిందుతుడిని కఠినంగా శిక్షించాలని మెడికోలు డిమాండ్ చేశారు. డాక్టర్లపై దాడులు ఆపాలని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు

బల్దియాలో బర్త్ సర్టిఫికెట్ల కలకలం

● సదాశివపేటలో అక్రమంగా ఎనిమిది సర్టిఫికెట్ల జారీ ● ఆలస్యంగా వెలుగులోకి

సదాశివపేట, ఆగస్టు 14 : సదాశివపేట బల్దియాలో దొడ్డిదారిన బర్త్, డెత్ సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఎనిమిది బర్త్ సర్టిఫికెట్లు అక్రమంగా బయటకు వచ్చాయి. స్వయంగా మున్సిపల్ కమిషనర్ డిజిటల్ సంతకాలతో అవి జారీ అయ్యాయి. మంజూరైన సర్టిఫికెట్లకు సంబంధించి బల్దియా కార్యాలయంలో ఎలాంటి అర్జీలు, ఫైల్స్ లేకపోవడం విస్మయం కలిగిస్తున్నది. ఈ తతంగం ఇటీవలే నుంచే జరుగుతుందా? లేక కొన్నేళ్లుగా కొనసాగుతూ వస్తుందా.? ఇదే పద్ధతిలో వందల సంఖ్యలో జారీ అయ్యాయా.? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి

కమిషనర్‌కు మాత్రమే తెలిసిన యూనిఫైడ్ బర్త్-డెత్ పోర్టల్ పాస్‌వర్డ్ ఆధారంగా ఒకే నెలలో వేర్వేరు రోజుల్లో సర్టిఫికెట్లు జారీ కావడం సదాశివపేట బల్దియాలో సంచలనంగా మారింది. నిరంతరం కమిషనర్ నిఘాలో ఉండాల్సిన యూబీడీ పోర్టల్ పాస్‌వర్డ్‌ను జనన-మరణ విభాంగలోని ఓ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నకిలీ చేసి సర్టిఫికెట్లు ఇచ్చారని, విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. యూబీడీ పోర్టల్ పాస్‌వర్డ్‌ను నకిలీ చేసి కిందిస్థాయి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జూన్ నెల 12వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో తన డిజిటల్ సంతకాలతో సర్టిఫికెట్లు జారీ చేశారని మున్సిపల్ కమిషనర్ ఈ నెల 12వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆలస్యంగా ఫిర్యాదుపై అనుమానాలు

నిబంధనలకు విరుద్ధంగా బర్త్ సర్టిఫికెట్లు మంజూరు కావడాన్ని గుర్తించడంతో వాటిని రద్దు చేయడం జరిగింది. ఈ బర్త్ సర్టిఫికెట్ల జారీలో ప్రముఖ పాత్ర పోషించి, అక్రమానికి పాల్పడిన కింది స్థాయి సిబ్బంది ఒకరిని నెల రోజుల క్రితమే విధుల్లో నుంచి తొలగించారు. అయితే, పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కమిషనర్ ఆలస్యం చేయడం పలు అనుమానాలకు తావిస్తున్నది. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్‌లో ఆయనకు కేటాయించిన కంప్యూటర్‌లోకి లాగిన్ అయితే తప్ప డేటాను, ఫైల్స్‌ను చూడడం ఎవరికీ సాధ్యం కాదు. అలాంటిది పాస్‌వర్డ్ ఇతరులకు ఎలా తెలిసింది అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏఏ సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయో కమిషనర్ ఎప్పటికప్పుడు చూసుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. నిర్లక్ష్యంగా ఉంటే తప్ప యూబీడీ పోర్టల్ పాస్‌వర్డ్‌ను ఇతరులు తెలుసుకోవడం అంత సులువు కాదు. పోలీసులు, పై స్థాయి అధికారుల సమగ్ర విచారణలో సర్టిఫికెట్ల జారీపై పూర్తి స్థాయి సమాచారం బయట పడుతుందని నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు.



అక్రమంగా జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్

కేజీబీవీ సిబ్బందికి టైం స్కేల్ వర్తింపజేయాలి: తపస్

చేగుంట ఆగస్టు 12: కేజీబీవీ పాఠశాలల్లో దీర్ఘ కాలంగా కాంట్రాక్ట్ విధానంలో పనిచేసున్న బోధన, బోధనేతర సిబ్బందికి మినిమం టైం స్కేల్(ఎంటీఎస్) వర్తింపచేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నవాత్ సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తపస్ చేగుంట మండలశాఖ అధ్య ర్యంలో మండలంలోని పోలంపల్లి, ఆదర్శ పాఠ శాల, వడియారం, కేజీబీవీ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఉన్నత విద్యార్హతలు కలిగి అర్హత పరీక్షలో మెరిట్ కమ్ రోస్టర్ ద్వారా ఎంపి కైన కొన్నేళ్లుగా పనిచేస్తున్న కేజీబీవీ స్పెషల్ ఆఫీ సర్లు, సీఆర్‌టీలు, పీజీ సీఆర్‌టీలు, బోధనేతర సిబ్బంది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలు నిర్వ హించాలంటూ పలు డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, ఉపాధ్యాయులు అమరేశ్వరి, బక్కప్ప, శ్రీనివాస్, పద్మ, సునిత, సునితాహెలెన్, సిద్దిరా ములు, వసంత తదితరులు పాల్గొన్నారు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

మధ్యాహ్నం ఆటతో బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND


విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 2.45,6.45,9.45 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 6.15,9.15
తాళ్లూరి 70 - ఇసిఐఎల్ 6.15,9.15 | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.30pm | స్వప్న 70 - కాటెదాన్ 9.00pm

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 7.05pm	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.40pm	టివోలి - సికింద్రాబాద్ 7.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.20pm	PVR అట్రియమ్ - గచ్చిబౌలి 7.55pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.45pm
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.40,7.20,10.25	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30,10.40
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50pm	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.40pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40,7.30,10.35
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 4.35pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 4.30pm	ఏషియన రాధిక - కాప్రా 4.35,10.35
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 4.20pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.45
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.50,7.50	రాఘవేంద్ర - మల్కాజిగిరి 4.50pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.00pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.15,7.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.40,7.45,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 5.00,10.55	ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.45,7.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.45,10.50	హైమాల్ - సనత్‌నగర్ 4.15,7.30,10.45	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.20,9.35
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 8.10pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.20,7.25,10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.35,7.25	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 4.35pm	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 9.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.35,10.40	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.45,7.45	షా షహెన్‌షా - చింతల్ 6.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 7.55pm	Cinepolis సుధా - శాలిబండ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.10,7.15	Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 4.45,8.10	మూవీమ్యాక్స్ - మౌలాలి 5.15,11.15
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.35,7.40		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.50,10.55

జెమిని 70 - వరంగల్ | వినోద 70 ఎ/సి - ఖమ్మం | దేవి 70 - నిజామాబాద్ | సినిమాస్ - మహబూబ్‌నగర్ | జెమిని - మంచిర్యాల | విష్ణురాం ఎ/సి - కోదాడ
PVR ఎస్‌2 70 - వరంగల్ | SVC ప్రతిమ - కరీంనగర్ | PVR వేణు - నిజామాబాద్ | వెంకటేశ్వర - గద్వాల్ | విట్రోస్ - మిర్యాలగూడ | మీరాజ్ - రాయచూర్
శ్రీదేవి - హన్మకొండ | శ్రీనివాస - కరీంనగర్ | గీతా - నిజామాబాద్ | GEETHA FILM DISTRIBUTERS

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 70ఎంఎం - కాటెదాన్


PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్‌2 సోము - మల్లాపూర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజిగిరి	షా షహెన్‌షా - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	హైమాల్ - సనత్‌నగర్	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని 70 - వరంగల్	వెంకటేశ్వర - కరీంనగర్	PVR సినిమాస్ - ఆర్మూర్	భవాని 70 - కొత్తకోట	విష్ణురాం సినిమాస్ - కోదాడ	రుక్మిణి 70 - సంగారెడ్డి
PVR ఎస్‌2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	AMD శ్రీనివాస - మహబూబ్‌నగర్	సినీమ్యాక్స్ 70 - నల్గొండ	నటరాజ్ - ఆదిలాబాద్	సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీదేవి - హన్మకొండ	SVC ప్రతిమ - కరీంనగర్	శ్రీనివాస - వనపర్తి	శ్రీనివాస 70 - మిర్యాలగూడ	SVC జెమిని - మంచిర్యాల	తిరుమల ఎ/సి - గజ్వేల్
ముకుంద్ - మహబూబాబాద్	న్యూఅశోక - గోదావరిఖని	వెంకటేశ్వర - గద్వాల్	విట్రోస్ 70 - మిర్యాలగూడ	సాయిదత్త 35 - మెదక్	శాంతమహల్ - ఆందూరు
స్వర్ణ ఎ/సి - జనగాం	PVR వేణు - నిజామాబాద్	పరమేశ్వర 70 - షాద్‌నగర్	అలంకార్ - సూర్యపేట	శ్రీనివాస - సిద్దిపేట	మీరజ్ - రాయచూర్
సాయిరాం - ఖమ్మం	గీతా - నిజామాబాద్	రామకృష్ణ - నాగర్‌కర్నూలు	తిరుమల - సూర్యపేట		అమర్ 70 - గంగావతి
పరమేశ్వర - కొత్తగూడెం	ప్రియా - కామారెడ్డి	వెంకటరమణ - జడ్చర్ల	రంగ ఎ/సి - కోదాడ	MYTHRI MOVIE DISTRIBUTORS LLP	



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్	శాంతి ఎ/సి - నారాయణగూడ	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	శ్రీరమణ 35 - అంబర్‌పేట్
రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల	ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్	జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం	BR హైటెక్ ఎ/సి - మాదాపూర్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	సాయిరంగ ఎ/సి - మియాపూర్
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి	SVC సంగీత - ఆర్.సి.పురం	వైజయంతి ఎ/సి - నాచారం	లక్ష్మి కళామందిర్ - అల్వాల్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్	తాళ్ళూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	సెన్సేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్	లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఎస్‌2 సోము - మల్లాపూర్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	హైమాల్ - సనత్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	MYTHRI MOVIE DISTRIBUTORS LLP	
అట్రియమ్ - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఎంబిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి		

INDEPENDENCE DAY SPECIAL ATTRACTION
DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.20,11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30 | AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.50,10.15,1.05,1.25,3.55,7.15,10.05

ప్రసాద్ - ఎన్‌టిఆర్ గార్డెన్స్ 8.00,8.00,11.00,2.00 5.00,8.00,11.00PM	PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.05,12.45,3.55,7.35,11.00	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 9.50,1.10,7.30,10.50	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.05,1.15,4.30,8.00,11.20	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.35,7.40,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.15,1.15,7.15,11.05	PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 9.05,12.45,4.00,7.35,10.50	రాఘవేంద్ర - మల్కాజిగిరి 9.30,1.30,7.20,11.10	Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 10.10,1.20,8.00,11.20PM	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.00,12.55,3.50,7.45,10.40	PVR ఎస్‌2 ఎ/సి - మల్లాపూర్	లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.30,1.30,7.20,11.10	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.45	ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.10,1.15,4.20,7.25,10.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.20,12.45,4.10,7.35,11.00	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.20,12.40,4.00,7.20,10.40	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,1.15,4.30,7.30,10.55	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.00,1.40,4.15,7.30	జెపి ఎ/సి - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 9.00,12.25,1.25,3.50,7.15,10.40	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.40,1.00,4.20,7.40,10.50	MOVIETIME హైమాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.15,10.30PM	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.40,1.00,4.25,7.20,10.45	విజయలక్ష్మి - ఎల్బినగర్
PVR గలేరియా - పంజాగుట్ట 9.20,12.45,4.10,7.35,11.00	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 9.10,12.30,3.50,7.10,10.30	MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 7.00,8.00,11.00,2.00, 5.00,8.00,10.55PM	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,4.30,7.30,10.40	ఎం.బి.ఆర్ - నారపల్లి 10.25,1.30,4.35,7.40,10.45
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.10,12.45,4.00,7.35,10.50	INOX సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ 9.30,12.50,4.10,7.30,10.50	Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.55,11.15PM	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.05,1.10,4.25,7.15,10.25	షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15PM
PVR పివిఆర్ - ముసారంబాగ్ 9.15,12.40,4.05,7.30,10.55	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.20,12.40,4.00,7.20,10.40	Cinepolis CCPL - మల్కాజిగిరి 10.10,1.20,7.55,11.15PM	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 8.00,4.30,7.30PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.35,1.00,7.25,10.50	మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.50,1.10,7.30,10.50	Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.05,1.15,4.30,8.00,11.20		AMR ఎఎంఆర్ - మౌలాలి 9.00,10.15,12.15,3.30, 4.45,6.45,10.00,11.00
	మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 9.30,12.50,7.10,10.30			

MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్	శ్రీరమణ ఎ/సి - అంబర్‌పేట్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక	సాయిరంగ ఎ/సి - మియాపూర్
దేవి ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్	సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం	తాళ్ళూరి స్క్రీన్2 - ఇ.సి.ఐ.ఎల్	VLS శ్రీదేవి - చిలకలగూడ
తారకరామ ఎ/సి - కాచిగూడ	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	తాళ్ళూరి స్క్రీన్1 - ఇ.సి.ఐ.ఎల్	MRR సాయిరామ్ - పోచంపల్లి
పద్మావతి ఎ/సి - కాచిగూడ	రామకృష్ణ 35 - అబిడ్స్	ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్	శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శాంతి ఎ/సి - నారాయణగూడ	అంజలి - సికింద్రాబాద్	సర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్	జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
సాయిరాజా ఎ/సి - ముషీరాబాద్	సాయిరామ్ - మల్కాజ్‌గిరి	రంగ 70 ఎ/సి - జీడిమెట్ల	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్	సాయిపూజా ఎ/సి - సూరారం	వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	SVC ఈశ్వర్ - అత్తాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్	శ్రీకృష్ణ ఎ/సి - ఆలియాబాద్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి	SVC సంగీత - ఆర్.సి.పురం	లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్	వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్	శెట్టిసినిమాస్ ఎ/సి - చౌదరిగూడ
విజేత 70 ఎ/సి - బోరబండ	అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్	స్వప్న 35 ఎ/సి - కాటేదాన్	వెంకటసాయి ఎ/సి - కీసర
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	రాఘవేంద్ర ఎ/సి - బీబీనగర్
	మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట్	శివశక్తి 70 ఎ/సి - కాప్రా	ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
పివిఆర్‌యస్‌2 - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఏషియన్ అశోక్ - హన్మకొండ
శాంభవి ఎ/సి - కాజీపేట్
కృష్ణకళామందిర్ - జనగాం
సూర్యకళామందిర్ - మహబూబాబాద్
జయ 70 ఎ/సి - పరకాల
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
అశ్విని కళామందిర్ - తొర్రూర్
తిరుమల ఎ/సి - ములుగు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
సూర్యకళామందిర్ - నెక్కొండ
వెంకటేశ్వర - ఏటూర్‌నాగారం
నారాయణ్ ఎ/సి - హసన్‌పర్తి
విబికె ఎ/సి - చేర్యాల
మోహన్ ఎ/సి - కేసముద్రం
తిరుమల ఎ/సి - పాలకుర్తి

ఖమ్మం జిల్లా
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
సి.ఎస్. గెలాక్స్ - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
తార సినిమాస్ - పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూర్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట్
వాసవి ఎ/సి - వైరా
దుర్గకళామందిర్ - బోనకల్
లక్ష్మీశ్రీనివాస - ఎన్కూర్
వెంకటరమణ - తాల్లాడ
బాలాజీ ఎ/సి - దమ్మపేట్
సాయిబాలాజీ - నేలకొండపల్లి
రఘు 70 ఎ/సి - చర్ల

కరీంనగర్ జిల్లా
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
తిరుమల ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాశ్రీనివాస్ - కరీంనగర్
శ్రీరమణ ఎ/సి - జగిత్యాల
బాలాజీ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల
మురళి ఎ/సి - జమ్మికుంట
శివరామకృష్ణ ఎ/సి - వేములవాడ
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
నటరాజ్ ఎ/సి - హుజూరాబాద్
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
వెంకటేశ్వర ఎ/సి - హుస్నాబాద్
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
యస్ఆర్ సినిమాస్ - మంథాని
రాజశ్రీ ఎ/సి - రాయికల్
సారథికళామందిర్ - కమలాపూర్
పన్‌సినిమా ఎ/సి - కమలాపూర్

మహబూబ్‌నగర్ జిల్లా
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
శ్రీరామ - నాగర్‌కర్నూల్
సాయిరామడీలక్స్ - అచ్చంపేట్
మహేశ్వరి - నారాయణఖేడ్
పరమేశ్వరి - కొత్తకోట
దేవి ఎ/సి - జడ్చర్ల
అశోక ఎ/సి - కల్వకుర్తి
వెంకట్రామ - మక్తల్
శ్రీమధవ్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్

నిజామాబాద్ జిల్లా
లలిత ఎ/సి - నిజామాబాద్
గీతాఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
శాంతి ఎ/సి - కామారెడ్డి
ప్రియా ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పివిఆర్ జెఆర్ - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
పరమేశ్వరి - బించుకుంద

నల్గొండ జిల్లా
తిరుమల ఎ/సి - నల్గొండ
నటరాజ్ ఎ/సి - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
తిరుమల - సూర్యాపేట్
నవ్య ఎ/సి - సూర్యాపేట్
భద్రాద్రి ఎ/సి - భువనగిరి
రామకృష్ణ ఎ/సి - చౌటుప్పల్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
విటి రామ్‌రాజ్ - తిరుమలగిరి
సత్యనారాయణ ఎ/సి - చండూర్
వెంకట్రామ ఎ/సి - నేరేడ్‌చర్ల
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
పద్మావతి ఎ/సి - దామరచర్ల
లక్ష్మి 70 ఎ/సి - మాల్

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట్
శ్రీనివాస - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
ఎస్.సినిమాస్ - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
శ్రీతిరుమల ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
మణికంఠ ఎ/సి - చెవేళ్ల
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
శ్రీకృష్ణ కళామందిర్ - మర్పల్లి

రాయచూర్ జిల్లా
మిరాజ్ ఎ/సి - రాయచూర్
పద్మావతి ఎ/సి - రాయచూర్
శివే ఎ/సి - కొప్పల్
లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్
పద్మావతి ఎ/సి - కర్టగి
కొడాలిసంగమేశ్వరి - సిద్దినూర్
స్టార్ - సిరిపురం జంక్షన్
వంశీచక్ర ఎ/సి - రాజంపేట్
కృష్ణటాకీస్ - నందిపేట్
లక్ష్మి ఎ/సి - యెల్లారెడ్డి

ప్రధాని నరేంద్రమోదీ హయాంలోనే దేశాభివృద్ధి

- విచ్ఛిన్నం, విధ్వంసాలతో దేశాల అభివృద్ధి అసాధ్యం
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

జహీరాబాద్/ఝరాసంగం, ఆగస్టు 14: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలోనే దేశాభివృద్ధి సాధ్యమైతుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. విభజన గాయాల స్మారక దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో పలువురు సంఘసేవకులు, తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్కప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండగా, నేడు మోదీ నేతృత్వంలో 5వ స్థానానికి చేరుకుందన్నారు. 3 స్థానంలో దేశ ఆర్థికవ్యవస్థను నిలిపేవిధంగా ప్రధానమంత్రి మోదీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భారతదేశ ఆర్థికమూలాలు నేడు గ్రామాల్లో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రపంచదేశాలకు మన భారతదేశం ఆదర్శంగా ఉందంటే అది మోదీకే సాధ్యమైందన్నారు. ప్రపంచదేశాలకు ఆహారం, వ్యాక్సిన్ తదితరాలను అందించి దేశకీర్తిని ప్రపంచపుటల్లోకి ఎక్కించిన గొప్పవ్యక్తి మోదీయేనని ఆయన స్పష్టం చేశారు. విచ్ఛిన్నం, విధ్వంసాలతో దేశాల అభివృద్ధి అసాధ్యమేనని ఆయన తెలిపారు. పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, నేపాల్, ఇరాన్, ఇరాక్, బంగ్లాదేశ్, తదితర దేశాలు వివిధ కారణాలతో విచ్ఛిన్నం, విధ్వంసాలకు గురయ్యాయని చెప్పారు. భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం మనపై ఎంతగానో ఉన్నదని చెప్పారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం అమరులు చేసిన సేవలను స్మరించుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఎడ్ల రమేష్, శ్రీనివాస్‌గుప్తా, మల్లికార్జున్, గొల్లభాస్కర్, సుభాష్‌రెడ్డి, రాజ్‌కుమార్ దేశ్‌పాండే, నౌబాద్ జగన్, బక్కయ్యగుప్తా పాల్గొన్నారు. అనంతరం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమానికి వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ పూజలు చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్


సమావేశంలో మాట్లాడుతున్న రాణి రుద్రమ

చరిత్రలో మర్చిపోలేని అమానుష ఘట్టం దేశ విభజన

సిద్దిపేట క్రైం, ఆగస్టు 14: భారతదేశ చరిత్రలో మర్చిపోలేని అమానుష ఘట్టం దేశ విభజన అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని శివానుభవ మండపంలో దేశ విభజన మాయని గాయాలు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1947లో జరిగిన దేశ విభజన చరిత్రలో ఒక అమానుష, అమానవీయ అధ్యాయమన్నారు. నెహ్రూ ప్రధాని కావడం కోసం అఖండ భారత్‌ను విడకొట్టారని విమర్శించారు. విభజన కారణంగా చెలరేగిన హింస, ద్వేషం లక్షలాదిమంది ప్రజల ప్రాణాలను బలిగొందని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటి బాలేష్‌గౌడ్, విభీషణ్‌రెడ్డి, కానుగంటి శ్రీనివాస్, బొంగోని సురేష్‌గౌడ్, తోకల ఉమారాణి, బూరుగు సురేష్‌గౌడ్, ఉపేందర్‌రావు, కోడూరి నరేష్, గోనె మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయి వదిలి వెళ్లిందని యువకుడి ఆత్మహత్య


ఆంజనేయులు (ఫైల్)

కౌడిపల్లి, ఆగస్టు 14: ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు నచ్చజెప్పడంతో తిరిగి తల్లి గారింటికి వెళ్లిపోవడంతో మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కంచన్‌పల్లిలో జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కంచన్‌పల్లి గ్రామానికి చెందిన చౌదరిపేట ఆంజనేయులు(22) చేగుట మండలం వడియారం గ్రామానికి చెందిన ఓ అమ్మాయి ప్రేమించుకున్నారు. వీరి ప్రేమను పెద్దలు కాదనడంలో పదిహేను రోజుల క్రితం పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్నారు. అయితే, ఇరు కుటుంబాల వారు పెద్దల సమక్షంలో మాట్లాడుకున్నారు. అయితే, అమ్మాయి తల్లిదండ్రులు తమ కూమార్తెకు నచ్చజెప్పడంతో ఆమె తిరిగి తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెంఇన అంజనేయులు బుధవారం ఉదయం పొలం దగ్గరకు వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో, ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో పొలం వద్దకు వెళ్లగా.. అక్కడ చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కౌడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి


యాదగిరి మృతదేహం

వర్గల్, ఆగస్టు 14: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయాడు. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి వివరాల ప్రకారం.. వర్గల్ మండలం మాదారం గ్రామానికి చెందిన మోత్రే యాదగిరి(45) మంగళవారం మధ్యాహ్నం చేపల వేటకు గాలం తీసుకుని శివారు ప్రాంతంలోని ఐలేని చెరువు వద్దకెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు చెరువు వద్దకు వెళ్లి గాలించగా.. రాత్రి 11 గంటలకు యాదగిరి మృతదేహం లభ్యమైంది. బుధవారం మృతుడి తండ్రి రాంచంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి


సంతోష్‌కుమార్ (ఫైల్)

కొండపాక,ఆగస్టు 14: విద్యుదాఘాతంతో రైతు మృతిచెందాడు. కొండపాక మండలం గిరాయిపల్లి గ్రామానికి చెందిన రైతు ఖైలారం సంతోష్‌కుమార్‌చారి తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో పొలం దున్నడానికి వెళ్తున్న క్రమంలో విద్యుత్ వైరు ట్రాక్టర్‌కు తగిలి షాక్‌కు గురై, స్పృహ కోల్పోయాడు. వెంటనే పరిసర ప్రాంత రైతులు చూసి సిద్దిపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మధ్యలో మృతిచెందాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట రూరల్, ఆగస్టు 14: అప్పులబాధతో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ శివారులో బుధవారం వెలుగులోకి వచ్చింది. సిద్దిపేట రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్లూరు గ్రామానికి చెందిన కొమ్ము శ్రీనివాస్(43) ఈ నెల 4న సిద్దిపేటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి కనిపించలేదు. గతంలో కూడా ఇలాగే వెళ్లి తిరిగొచ్చేవాడని కుటుంబీకులు తెలిపారు. ఇదిలా ఉండగా రాఘవాపూర్ శివారులోని పిట్టలవాడ సమీపంలో శ్రీనివాస్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. మృతుడికి కొన్ని అప్పులు ఉన్నాయని, వాటి గురించి మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని తెలిపారు. భార్య తార ఫిర్యాదు మేరకు సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి


భవాని(ఫైల్)

చిన్నకోడూరు, ఆగస్టు 14: గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని.. చికిత్స పొందుతూ మృతిచెఇందింది. ఎస్ఐ బాలకృష్ణ వివరాల ప్రకారం.. చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన పండుగ లచ్చవ్వ, రాజయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె భవాని(18) ఉన్నారు. భవాని ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక, సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయ్యింది. ఈ విషయాన్ని తరచూ కుటుంబసభ్యులకు చెప్పుకుంటూ బాధపడుతుండేది. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన భవాని 13న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగింది. కొద్దిసేపటికి ఇంట్లోకి వచ్చిన వదిన రేఖకు విషయం చెప్పింది. వెంటనే కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. మృతురాలి తల్లి లచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పటాన్‌చెరులో ఫ్లై ఓవర్ ప్రతిపాదన

- ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ గణపతిరెడ్డి


ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితో కలిసి జాతీయ రహదారిని పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీర్ గణపతిరెడ్డి

పటాన్‌చెరు, ఆగస్టు 14: జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించే పనులు చురుగ్గా సాగుతున్నాయని, పటాన్‌చెరు పట్టణంలో ప్రజలకు, చిరు వ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా ఫ్లై ఓవర్ ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ గణపతిరెడ్డి చెప్పారు. బుధవారం పటాన్‌చెరులో జాతీయ రహదారిలో విస్తరణ పనులు, ట్రాఫిక్ సమస్యను నేరుగా పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ అతిథి గృహంలో సమీక్ష నిర్వహించారు. పట్టణం మధ్య నుంచి జాతీయ రహదారి వెళ్తున్నందున ఆరు లైన్లుగా విస్తరిస్తే నిత్యం ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని, భూ సేకరణలో పెద్దఎత్తున భూమిని కోల్పోవడం ద్వారా వ్యాపారులు వీధిన పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చీఫ్ ఇంజనీర్‌కు వివరించారు. ప్రత్యామ్నాయంగా ఆల్విన్ ఫ్యాక్టరీ నుంచి నవోపాన్ చౌరస్తా వరకు ఫ్లై ఓవర్‌ను నిర్మించాలని కోరారు. చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను గుర్తించామన్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఫ్లై ఓవర్ ప్రతిపాదినను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, సపానాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

నాచగిరిలో వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

వర్గల్, ఆగస్టు 14: అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో స్వామివారి పవిత్రోత్సవాలు బుధవారం సాయంత్రం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ వేదపండితుల వేద మంత్రోశ్ఛరణల మధ్య పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో విష్వక్సేనారాధన, స్వస్తి పుణ్యవచనం, రక్షబంధనం, మృత్యంగ్రహనము, అంకురార్పణ, నీరాజనం, మంత్రపుష్పము, తీర్థ ప్రసాదములు వితరణ తదితర పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు భక్తులు అధికంగా తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్.అన్నపూర్ణ పర్యవేక్షణలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


ఆలయంలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేస్తున్న వేదపండితులు

ఎద్దుమైలారం జడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన జపాన్ బృందం

కంది, ఆగస్టు 14: గ్లోబల్ సైన్స్ క్యాంపస్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీహెచ్ సందర్శనకు వచ్చిన జపాన్ బృందం.. మండల పరిధిలోని ఎద్దుమైలారం జడ్పీహెచ్ఎస్‌లో సందడి చేసింది. జపాన్ బృందానికి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. జపాన్‌లోని షిమనే విశ్వవిద్యాలయం ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ మియుకి మత్సుడా, ప్రొఫెసర్లు తత్సుయుకి యమ్మో, హేమంత్ నూతలపాటితో పాటు జపాన్ ఇంటర్మీడియట్ పాఠశాల విద్యార్థులు యుకీ నాగో, అమీకొనిషి, కితా టోమ్‌లు జపాన్ బృందం సందర్శించింది. ఇక్కడి విద్యావిధానంపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.


జపాన్ బృందానికి స్వాగతం పలుకుతున్న ఎద్దుమైలారం జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు

సిరసనగండ్లలో ఉచిత వైద్య శిబిరం

కొండపాక, ఆగస్టు 14: కొండపాక మండలం సిరసనగండ్ల గ్రామంలో కొండపాక ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ రజిని ఆధ్వర్యంలో బుధవారం వృద్ధాప్య ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 ఏళ్లకు పైబడిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. వృద్ధులకు సాధారణంగా వచ్చే మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పి, మధుమేహం, రక్తపోటు, కడుపులో మంట, మలబద్ధకం, జలుబు, దగ్గు, మూత్ర సంబంధమైన వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన అనారోగ్య సమస్యలతో పాటు... 129 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ఫార్మాసిస్ట్ శివ, డీపీఎంవో భానుతేజ, రమేష్ ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాకు ఫుడ్ సేఫ్టీ అధికారుల నియామకం

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 14: సంగారెడ్డి జిల్లాకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నియమితులయ్యారు. ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా(ఏఎఫ్‌సీ) పనిచేస్తున్న అమృతశ్రీకి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఇక సంగారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీషికా నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లో పనిచేస్తున్న ఆమెకు జిల్లా ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు అప్పగించారు. వీరు వారి హోదాల్లో విధుల్లో చేరారు.


నిందితులను చూపెడుతున్న సిద్దిపేట ఏసీపీ మధు


వరకట్న వేధింపు కేసులో నిందితుల అరెస్ట్


సిద్దిపేట క్రైం, ఆగస్టు 14: వరకట్నం కోసం వేధించడంతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో నిందితులను చిన్నకోడూరు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిద్దిపేట ఏసీపీ మధు వెల్లడించారు. సిద్దిపేట పట్టణంలోని నాసర్‌పురా కాలనీకి చెందిన మౌనికకు చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన కూన రవితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వివాహ సమయంలో రూ.3 లక్షల నగదు, ఆరు తులాల బంగారం కట్నంగా ఇచ్చారు. వీరికి కూతురు(4), కుమారుడు(2) ఉన్నారు. అయితే కొంతకాలంగా మౌనికను అదనపు కట్నంగా మరో రూ.3 లక్షలు తీసుకురావాలని భర్త రవి, అత్త యాదవ్వ వేధిస్తున్నారు. రోజురోజుకూ వేధింపులు ఎక్కువకావడంతో భరించలేక జూలై 28న మౌనిక ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అదేరోజు దహన సంస్కారాలు చేసి సాక్ష్యాలు దొరక్కుండా చచేసేందుకు ప్రయత్నించారు. తన కూతురు మౌనిక మృతిపై అనుమానం ఉన్నదని తల్లి మల్కాల మంజుల మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సిద్దిపేట ఏసీపీ మధు, రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాల్ పాట ఎస్ఐ అసిఫ్‌లు కలిసి బుధవారం నిందితులను భర్త రవి, అత్త యాదవ్వను అదుపులోకి తీసుకుని విచారించగా.. నిజాన్ని ఒప్పుకున్నారు. అలాగే దహనం చేసిన స్థలం నుంచి క్లూస్‌టీం సహాయంతో మృతురాలి ఎముకలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.

ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


పట్టుకున్న రేషన్ బియ్యంతో టాస్క్‌ఫోర్స్, పోలీసులు

మద్దూరు, ఆగస్టు 14: అక్రమంగా రవాణా చేస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, మద్దూరు పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. మద్దూరు ఎస్ఐ షేక్ మహబూబ్ మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోతు రాజేష్, గంజి అశోక్ వాహనంలో బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.








సంగారెడ్డిలో కలెక్టర్ వల్లూరు క్రాంతికి జాతీయ పతాకాన్ని అందజేస్తున్న పోస్టల్ శాఖ అధికారులు

కలెక్టర్, ఎస్పీలకు జాతీయ పతాకాల అందజేత

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 14: తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి పంపిన త్రివర్ణ పతాకంతో పాటు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలకు సంబంధించిన ఉత్తరాలను సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్‌లకు బుధవారం పోస్టల్ శాఖ అధికారులు అందజేశారు. జాతీయజెండాను అందజేసినవారిలో సంగారెడ్డి హెడ్ పోస్టాఫీస్ పోస్ట్ మాస్టర్ పరమేశ్వర్, డిప్యూటి పోస్టమాస్టర్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌బీసీవో ఇన్‌చార్జి రమావత్ సురేష్, తపాలాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి


కౌడిపల్లి: ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కౌడిపల్లి/చేగుంట, ఆగస్టు14: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన కౌడిపల్లి, నార్సింగి మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. రోగులకు మందులు అందుబాటులో ఉంచాలని వైరల్ ఫీవర్, డెంగీ రాకుండా విద్యాసంస్థల్లో వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. కాగా నార్సింగి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సైతం తనిఖీ చేశారు. ధరణి పోర్టల్ ప్రక్రియపై రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కరీమ్, వైద్యాధికారి రవికుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వర్షం వస్తే విలవిల

● నివాసాల మధ్య రోడ్లపై నిలుస్తున్న నీరు .. వెంకట్రావ్ మక్తా తండావాసుల ఇక్కట్లు

కంది, ఆగస్టు 14: కంది మండల పరిధిలోని వెంకట్రావ్ మక్తా తండావాసులకు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి కందిలో ఓ మోస్తరు భారీ వర్షం కురవడంతో కంది లక్ష్మీనగర్ కాలనీతో పాటు వెంకట్రావ్ మక్తాతండాలో ఎక్కడికక్కడ వాన నీరు నిలిచిపోయింది. వెంకట్రావ్ మక్తా తండా నుంచి కందికి వెళ్లే ప్రధాన రహదారి మొత్తం వర్షం నీటితో నిండిపోయింది. దీంతో బడికి వెళ్లే విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఎత్తుకొని తీసుకెళ్లాల్సి వచ్చింది. ఇక తండాలోని ఆయా వీధుల్లో భారీగా వర్షపునీరు నిలిచిపోవడంతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తమ తండాకు తారు రోడ్డు వేసి, వర్షం పడినప్పుడు వీధుల్లో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.


వర్షం నీటిలోంచి పిల్లలను పాఠశాలకు తీసుకెళ్తున్న వెంకట్రావ్ మక్తా తండావాసులు


తండాలోని జనావాసాల్లో నిలిచిన నీరు

అధ్వానంగా ఆనెగుంట-మల్‌చెల్మ రహదారి

● 4 కిలోమీటర్ల దూరానికి 12కిలోమీటర్లు చుట్టిరావాల్సిందే.. మరమ్మతులు చేపట్టాలని ప్రజల వేడుకోలు


బురదమయంగా మల్‌చెల్మ- ఆనెగుంట రోడ్డు

జహీరాబాద్,ఆగస్టు 14: జహీరాబాద్ మండల పరిధిలోని మల్‌చెల్మ-ఆనెగుంట గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా తయారైంది. కనీసం నడిచేందుకు సైతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తున్నది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు సంబంధిత అధికారులకు, నాయకులకు విన్నవించినా ప్రయోజనం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మల్‌చెల్మ గ్రామంలో ఆస్పత్రి, బ్యాంకులు ఉండడంతో నిత్యం మల్‌చెల్మకు వెళ్లక తప్పని పరిస్థితి ఉందని ఆనెగుంట ప్రజలు తెలిపారు. ఆనెగుంట-మల్‌చెల్మ గ్రామాల మధ్య దూరం 4కిలోమీటర్లు కాగా, శేఖాపూర్ గ్రామం మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాలంటే 12కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. దశాబ్దాల కాలంగా ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడాన్ని చూస్తే గ్రామాల అభివృద్ధిపై పాలకుల తీరు ఎలా ఉందో అర్థమవుతుందని మండిపడ్డారు. కనీస సౌకర్యాల కల్పనలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. మల్‌చెల్మ-ఆనెగుంట రోడ్డుకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రోడ్డును అభివృద్ధి చేయకపోతే ఆందోళనలు చేపడతామని ప్రజలు తెలిపారు.

42 బాటిళ్ల నకిలీ మద్యం పట్టివేత

జహీరాబాద్, ఆగస్టు 14: డిఫెన్స్ మద్యం అంటూ నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. బీదర్‌కు చెందిన అంబదాస్, అభిషేక్‌లు మండలంలోని కొత్తూర్(బీ) వద్ద డిఫెన్స్ మద్యం పేరుతో నకిలీ మద్యం విక్రయిస్తున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిదింతులు పట్టుపడ్డారు. వారి నుంచి 42 మద్యం బాటిళ్లు, కారును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు వీణారెడ్డి, చంద్రశేఖర్, గాంధీనాయక్, ఎస్‌ఐ. అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచుకు తీవ్రగాయాలు

నారాయణఖేడ్, ఆగస్టు 14: రాంగ్ రూట్‌లో వస్తున్న లారీ నడుచుకుంటూ వెళ్తున్న మాజీ సర్పంచు కాళ్లపై నుంచి దూసుకుపోవడంతో పాదాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ఘటన నారాయణఖేడ్‌లోని రాజీవ్‌చౌక్ వద్ద బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం రుద్రారం మాజీ సర్పంచు చిలకపల్లి శర్ణప్ప(75) తన స్వగ్రామానికి వెళ్లే క్రమంలో రాజీవ్ చౌక్ నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా రాంగ్‌రూట్‌లో వచ్చిన లారీ వేగంగా అతడి కాళ్లపై నుంచి దూసుకు వెళ్లడంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలై పాదాలు నుజ్జునుజ్జయ్యాయి. ఇది గమనించి స్థానికులు వెంటనే శర్ణప్పను నారాయణఖేడ్ ఏరియా వైద్యశాలకు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డికి తరలించారు.

చిలప్‌చెడ్‌లో వృద్ధుడి అదృశ్యం


మొగులయ్య

చిలప్‌చెడ్ ఆగస్టు 14: మండలకేంద్రంలో మతి స్థిమితం లేని వృద్ధుడు అదృశ్యమయ్యాడు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలప్‌చెడ్ గ్రామానికి చెందిన కాళ్ల మొగులయ్య (75) ఈ నెల 9వ తేదీ సాయంత్రం సుమారు 4 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతని కుమారుడు పండరి బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోయింది. మొగులయ్య శరీరంపై తెల్ల రంగు చొక్కా, తెల్ల దోవతి, టవల్ ధరించి ఉన్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మెదక్‌లో టిప్పర్ ఢీకొని వృద్ధుడి దుర్మరణం


శ్రీనివాస్(ఫైల్)

మెదక్ అర్బన్, ఆగస్టు 14: రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణానికి చెందిన నాగమల్లి శ్రీనివాస్(74) ఆలయంలో సేవకుడిగా పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం పట్టణంలోని బోరంచమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో ఇంటికెళ్లేందుకు రాందాస్ చౌరస్తాలో కాలినడకన రోడ్డు దాటుతుండగా సిగ్నల్ వద్ద ఆగిన టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని ముందుకు తోలాడు. దీంతో శ్రీనివాస్ తలపై నుంచి ముందు టైర్లు దూసుకుపోయి తలభాగం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొడుకు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పట్టణ సీఐ నాగరాజు తెలిపారు.

కుటుంబ కలహాలతో మహిళ మృతి

చేగుంట, ఆగస్టు 14: మండలంలోని బోనాలలో కుటుంబ కలహాలతో వృద్ధురాలు పురుగులమందు తాగి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. ఎస్‌ఐ బాల్‌రాజ్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బండారు బుచ్చవ్వ(65) కుటుంబ కలహాలతో కలత చెంది పురుగుల మందు తాగి అస్వస్థతకు గురైంది. వెంటనేఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పలు చోట్ల ఘనంగా తిరంగా ర్యాలీ


సంగారెడ్డిలో నిర్వహించిన ర్యాలీలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 14: సంగారెడ్డిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐబీ నుంచి కొత్త బస్టాండ్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర అధ్యక్షుడు విఠల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందరూ సగర్వంగా జాతీయ పండుగను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి మహేశ్, సంయుక్త కార్యదర్శి వెంకట్, నాయకులు నిఖిల్, తానాజీ, శశాంక్ పాల్గొన్నారు.


● జోగిపేట: పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మువ్వన్నెల పతాకాలను చేతబట్టి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ అసెంబ్లీ ఇన్‌చార్జి ప్రభాత్‌కుమార్, మాజీ పట్టణాధ్యక్షుడు గాజుల నవీన్, జిల్లా నాయకులు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

● జిన్నారం: బొల్లారం మున్సిపాలిటీలో బీజేపీ ఆధ్వర్యంలో తిరంగార్యాలీని నిర్వహించారు. బుధవారం మున్సిపల్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఆనందకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, స్థానికులు త్రివర్ణ పతాకాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

నారాయణఖేడ్: ఖేడ్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు పట్టణంలో యువకులతో కలిసి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ చౌక్‌లో జాతీయ గీతాన్ని ఆలపించారు.పౌరుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు తిరంగా ర్యాలీని నిర్వహించినట్లు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, ఖేడ్ మండలశాఖ అధ్యక్షుడు భూమ్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దశరత్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

● రేగోడు: మండల కేంద్రంలో బుధవారం హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవం విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీష్ గౌడ్, పరమేశ్వర్ చారి తదితరులు ఉన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని నిరసిస్తూ పలు మండలాల్లో బంద్


బంద్ సందర్భంగా తడ్కల్‌లో మూసి ఉన్న దుకాణాలు

నారాయణఖేడ్/కంగ్టి, ఆగస్టు 14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఖేడ్ పరిధిలోని మండల కేంద్రమైన నిజాంపేటలో బుధవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలు, వ్యాపార, వాణిజ్య దుకాణాలు, విద్యా సంస్థలవారు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పార్టీలకు అతీతంగా నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు ర్యాలీ నిర్వహించి, ప్రధానచౌక్‌లో మానవహారాన్ని నిర్వహించి హిందువులపై జరుగుతున్న దాడులను నివారించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సబితలింగారెడ్డి, రాధాకిషన్, సప్తగిరి, నాగరాజ్, శంకర్, రవి పాల్గొన్నారు. అదేవిధంగా కంగ్టిమండల పరిధిలోని తడ్కల్‌లో బంద్ సంపూర్ణంగా కొనసాగింది. భజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్ తదితర హిందుసంఘాల పిలుపు మేరకు వస్త్ర వ్యాపార, వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూసి ఉంచారు.

'తారా' ప్రిన్సిపాల్‌కు అదనపు బాధ్యతలు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 14: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్‌కు సదాశివపేట డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా(ఎఫ్‌ఏసీ) అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఇన్సూరెన్స్ పేరుతో మోసం

శివ్వంపేట, ఆగస్టు 14: ఇన్సూరెన్స్ పేరిట సైబర్ నేరగాళ్ల బారినపడిన ఓ వ్యక్తి రూ. 1,46,559మోసపోయిన ఘటన బుధవారం శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి గుర్తు తెలియని వ్యక్తి ఒక ఫోన్ నెంబర్ నుంచి మీకు 10 లక్షల లోన్ వస్తుందని నమ్మబలికి లోన్ కోసం ఇన్సూరెన్స్ ప్రాసెస్ ఫీజు కోసం ఫోన్ పే లో రూ. 1,46,559 చెల్లించాలని చెప్పి ఆ మొత్తాన్ని కాజేశారు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు.

రేపటి నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు: ఆర్‌ఎం

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 14 : రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు మెదక్ రీజినల్ మేనేజర్ ప్రభులత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి 21 వ తేదీ వరకు ఆరు రోజుల పాటు అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మెదక్ రీజియన్‌లో 265 బస్సులు అదనపు బస్సులు నడపనున్నట్లు ఆమె తెలిపారు.

కొత్లాపూర్ పాఠశాలలో న్యాయాధికారి తనిఖీలు


కొత్లాపూర్‌లోని కేజీబీవీలో తనఖీ చేస్తున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 14 : సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతులు బాలికల పాఠశాలలో బుధవారం న్యాయాధికారి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు న్యాయఅవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు: జిల్లా విద్యాధికారి

కోహీర్, ఆగస్టు 14: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కోహీర్ మండలంలోని కవేలి గ్రామంలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయం ప్రకారం విధులకు హాజరై విద్యాబోధన అందించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. కవేలి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహణ సక్రమంగా లేదన్న సమాచారంతో పాఠశాలలను సందర్శించిన డీఈవో ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన కార్మికులకు పలు సూచనలిచ్చారు. అనంతరం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

దేవయ్య మృతి పట్ల టీపీటీఎఫ్ సంతాపం

మెదక్ అర్బన్, ఆగస్టు 14: విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి, వాగ్గేయకారుడు దేవయ్య మృతి పట్ల టీపీటీఎఫ్ సంఘం సంతాపం వ్యక్తం చేసింది. బుధవారం దేవయ్య పార్థివ దేహానికి ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సంగయ్య, వెంకట్‌రామ్‌రెడ్డి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో కవిగా, గాయకునిగా, కళాజాత, అక్షర సంక్రాంతి కార్యక్రమాలను అనేక గ్రామాల్లో నిర్వహించారని, సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి దేవయ్య పని చేశారని గుర్తు చేశారు.

క్రీడా కారులను ప్రోత్సహించడానికి కృషి: ఖేడ్ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ఆగస్టు 14: క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్ గ్రౌండ్‌లో ఆయా కార్యక్రమాల కోసం చేస్తున్న ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్‌షెట్కార్, వైస్ చైర్మన్ దారంశంకర్, ఆర్డీవో అశోక చక్రవర్తి, డీఎస్పీ వెంకట్‌రెడ్డిలతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయపతాకాలు ఆవిష్కరించిన అనంతరం ఉదయం 9.30 గంటలకు మున్సిపల్‌పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పదోతరగతి, ఇంటర్, పోటీ పరీక్షల టాపర్లకుప్రతిభ పురస్కారాలను అందజేస్తామన్నారు.

'మాకూ బదిలీలను వర్తింపజేయాలి'

మునిపల్లి, ఆగస్టు 14: ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మునిపల్లి మోడల్ స్కూల్ ఎదుట మధ్యాహ్న భోజనం సమయంలో టీచర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ టీచర్లు మాట్లాడుతూ తమకు బదిలీలను వర్తింపజేయాలన్నారు. కేవలం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల్, రవి, నరేష్, మంగోత్, నర్సింహారావు, ఉష, ఆశాలత, రమాదేవి, వాజిద, మహేష్, విజయ పాల్గొన్నారు.

మద్యం, మాంసం అమ్మకాలు నిలిపివేయండి

మనోహరాబాద్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మాంసం, మద్యం అమ్మకాలు నిలిపి వేయాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ సుభాష్‌గౌడ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి రూపాగౌడ్‌కు గ్రామయువకులు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కోరారు.

మా చిత్రంలో నటించే అవకాశం

★ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్‌లో బాబా బాలయోగి చిత్రం సెప్టెంబర్ 19న రామానాయుడు స్టూడియోలో షూటింగ్ ప్రారంభం. అన్ని వయసుల కొత్త వారికి యాక్టింగ్ ఫ్రీగా నేర్పిస్తున్నాం. మా సినిమాలో అవకాశం ఇస్తాం. మీ ఫోటోలు వాట్సాప్ నెం.7981403355కు పంపండి. ఫిలింనగర్ Hyd. దర్శకుడు. AJH-002572

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

PUBLIC NOTICE

The General Public is hereby inform that Mr.GUJJETI SRINIVAS, S/O.SANGAIAH, AGE 38 YEARS, OCCUPATION : BUSINESS, H.No.1-5-41, POLICE STATION COLONY, NARAYANKHED VILL & MANDAL, SANGAREDDY DIST., SANGAREDDY DIST., TELANGANA STATE. My Client M/s SHRIRAM FINANCE LTD JOGIPET Branch, Sanga Reddy Dist with a requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY. [illegible]

Sd/-Aravind Kulkarni, Advocate, Sangareddy. Cell : 8639166516

PUBLIC NOTICE

The General Public is hereby inform that Mr.KADALA RAVELLI PRABHU, S/O.DURGAIAH, AGE 44 YEARS, OCCUPATION : BUSINESS, [illegible] SANGAREDDY DIST. TELANGANA STATE. My Client M/s SHRIRAM FINNACE LTD. Jogipet Branch, Sanga Reddy Dist with a requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY. [illegible]

Sd/-Aravind Kulkarni, Advocate, Sangareddy. Cell : 8639166516

PUBLIC NOTICE

The General Public is hereby inform that MR MD ISMAIL S/O BABU MIYA H.NO 1-97 HULGERA MANDAL RAIKODE SANGA REDDY Telangana State My Client SHRIRAM FINANCE LTD. ZAHEERABAD Branch, with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY [illegible]

Sd/- B.GANESH, Advocate, 9666586876, MEDAK Dist-502110.

PUBLIC NOTICE

The General Public is hereby inform that MR K SANJAY CHANDRA S/O K RAMULU H.NO 971 SHILPA VENTURE ZAHEERABAD SANGAREDDY DIST Telangana State. My Client SHRIRAM FINANCE LTD ZAHEERABAD Branch, SANGAREDDY Dist with a Requesting To Advance of Loan by Mortgaging his Property

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY [illegible]

Sd/- B.GANESH, Advocate, 9666586876, MEDAK Dist-502110

PUBLIC NOTICE

The General Public is hereby inform that Smt DARAM SOWMYA, W/O.DARAM SANJAY KUMAR AGE 42 YEARS, OCCUPATION BUSINESS,H NO: VILL NO 110 MAGNA MAJESTIC MEADOWS, TELLAPUR VILL, OSMAN NAGAR Road, KOLLUR POST, SANGAREDDY DIST. TELANGANA STATE, My Client M/s SHRIRAM FINNACE LTD, SANGAREDDY Branch, Sanga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

SCHEDULE-1 PROPERTY: All that the Flat No. 103 on First floor of SHANTHA CAPITAL apartment constructed on Plot No112 in Survey No.10 with the proportion [illegible]

Sd/-AravindKulkarni,Advocate, Sangareddy Cell:8639166516











